జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజాల కోసం

నిజామాబాద్

శుక్రవారం 22 నవంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04



## జీజీ హెచ్ ను సందర్శించిన డీజీ అనిల్ కుమార్



**ప్రజాజ్యోతి,నిజామాబాద్ బ్యూరో :** నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని పోలీస్ శాఖ డైరెక్టర్ జనరల్(డీజీ) అనిల్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్(ఎస్పీఎఫ్) సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వారికి పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ మాట్లాడుతూ ఆసుపత్రిలో సిబ్బంది పెంచాలని, ఖాళీగా ఉన్న పోస్టు లను భర్తీ చేయాలని డీజీ ని కోరారు.

# దివ్యాంగ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యం

## దివ్యాంగుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ప్రభుత్వం క్రీడలు నిర్వహణ జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్

**ప్రజా జ్యోతి,నిజామాబాద్ బ్యూరో :** మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి దివ్యాంగుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)అంకిత్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా శిశు దివ్యాంగ, వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్లకు జిల్లా దివ్యాంగ వయోవృద్ధుల మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యంగా విద్యార్థినీ విద్యార్థులకు పలు రకాల క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు కూడా చదువుతో పాటే అన్ని రంగాల్లో తోపాటు క్రీడల్లో కూడా చక్కని ప్రతిభను రాణిస్తారని అన్నారు. రవీంద్ర జైన్ అంధుడు అయినప్పటికి ఆయన స్వరకర్తగా గేయ రచయితగా గాయకుడు గా రామాయణ సీరియల్ కి పనిచేసారని మనందరం చందు ఛాంపియన్ సినిమా చూడాలని అది ఒక దివ్యాంగుడి కి సంబందించిన సినిమా అని ఒక దివ్యాంగుడు పారా ఒలింపిక్ లో స్వర్ణ పథకం సాధించాడన్నారు. దివ్యాంగులు తాము దివ్యంగులమని ఆత్మన్యునత భావానికి గురి కాకుండా మనోధైయిర్యముతో ముందుకు సాగాలన్నారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం 2024 సంవత్సరంలో భాగంగా గురువారం విభిన్న ప్రతిభావంతుల క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు.ఈ క్రీడల్లో దివ్యంగులకు వివిధ రకాల పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు.అందులో క్యారం, రన్నింగ్,షాట్ పుట్,చెస్ క్రీడలను నిర్వహించనున్నట్లు ఆమె వివరించారు. ఇందులో గెలుపొందిన క్రీడాకారులకు డిసెంబర్ మూడో తేదీన బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనేందుకు జిల్లాలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మానసిక దివ్యాంగుల పాఠశాల, అంధుల



విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం జరిగిందన్నారు.సాధారణ వ్యక్తుల కంటే ఈ క్రీడల్లో మానసిక దివ్యంగా విద్యార్థులు ఎంతో అద్భుతంగా ఆటలు ఆడారన్నారు.

కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి ఏపీఫోరం సెక్రెటరీ స్వరూప,గ్రేసీ డెఫ్ స్కూల్ నిర్వాహకురాలు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## కరణం మల్లీశ్వరి ని ఆదర్శంగా తీసుకుని వేయిట్ లిఫ్టింగ్లో ఎదగాలి

- మండల విద్యాశాఖాధికారి సక్కి అశోక్ కుమార్
- ...నవీపేట్ లో వెయిట్ లిఫ్టింగ్ ఎంపికలు పూర్తి
- రాష్ట్ర టోర్నీకి జిల్లా బృందం ఖరారు



## బీసీ కుల గణన జరిగితేనే మన హక్కులు మనకు చెందుతాయి

**- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్ గౌడ్**



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** బీసీ కుల గణన జరిగితేనే మన హక్కులు మనకు చెందుతాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని ఆదర్శనగర్ లోని మేరు భవన్ లో జరిగిన బీసి కులగణన పై గురువారం జరిగిన బీసీ సదస్సులో పాల్గొని ప్రసంగించారు. దాదాపు 100 ఏళ్ల తర్వాత మన బీసీ కుల గణన జరుగుతుందని, మనమెంతో మనకంత రిజర్వేషన్లు రావాలంటే

## కరణం మల్లీశ్వరి ని ఆదర్శంగా తీసుకుని

# వేయిట్ లిఫ్టింగ్లో ఎదగాలి

### మండల విద్యాశాఖాధికారి సక్కి అశోక్ కుమార్

### ...నవీపేట్ లో వెయిట్ లిఫ్టింగ్ ఎంపికలు పూర్తి

### రాష్ట్ర టోర్నీకి జిల్లా బృందం ఖరారు




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి**
ఎస్ జి ఎఫ్ నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ అండర్ 17 బాల బాలికల ఎంపిక పోటీలు గురువారం నవీపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించడం జరిగిందని ఎస్ జి ఎఫ్ నిజామాబాద్ క్రీడల నిర్వహణ కార్యదర్శి నాగమణి తెలిపారు. నవీపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడి డాక్టర్ రవీందర్ అబ్బాపూర్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. వివిధ శరీర బరువు కేటగిరిలో బాల బాలికలకు వేరువేరుగా పోటీలు జరిగాయి. ఇందులో ప్రతిభ చాటిన క్రీడాకారులు, క్రీడాకారినీలను రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. ఒలింపిక్స్ లో వెయిట్ లిఫ్టింగ్ క్రీడకు పతకం సాధించిన ఇండియన్ వెయిట్ లిఫ్టర్ కరణం మల్లీశ్వరినీ ఆదర్శంగా తీసుకొని వెయిట్ లిఫ్టింగ్ క్రీడలో ఎదగాలని మండల విద్యాశాఖ అధికారి సక్కి అశోక్ కుమార్ ఉద్ఘాటించారు. సాధనతో వెయిట్ లిఫ్టింగ్ లో ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చుని పేర్కొన్నారు. చదువు ఆటలు రెండు విద్యార్థులకు ముఖ్యమైనవే అన్నారు. శారీరక మానసిక ఎదుగుదలకు క్రీడలు దోహదం చేస్తాయన్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రతిభను సానబడితే మెరీకల్ లాంటి క్రీడాకారులు తయారవుతారని చెప్పారు. కార్యక్రమంలో నవీపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రత్నకుమారి, పిడి రవీందర్ సీనియర్ ఉపాధ్యాయులు జదిద్య, భూమయ్య, పీడీలు సంగీతరావు, స్వప్న, వెంకటేశ్వరరావు, అబ్బయ్య, రమేష్, గణేష్, మధుకర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు ఎంఈఓ సక్కి అశోక్ కుమార్ పూజా కార్యక్రమాలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి వెయిట్ లిఫ్టింగ్

## ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్, మేనేజర్ మధ్య వాగ్వాదం

**ప్రజాజ్యోతి ఆర్మూర్ ప్రతినిధి:**ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజు, మేనేజర్ హయ్యూమ్ మధ్య గురువారం వాగ్వాదం చోటు చేసుకుంది. మేనేజర్ వ్యక్తిగత పనిపై హైదరాబాద్ వెళ్లేందుకు సెలవు కావాలని కమిషనర్ ను కోరగా, ఇన్ ఛార్జి కమిషనర్ పోస్టు పైరవీ కోసమే సీడీఎంఏ కార్యాలయానికి వెళ్తున్నావని, నాకు అంతా తెలుసంటూ కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. తానెలాంటి పైరవీ చేయడం లేదని, తన భార్య క్యాన్సర్ చికిత్స కోసమే వెళ్తున్నానని మేనేజర్ చెప్పినట్లు తెలిసింది. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం మొదలై, ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకునే వరకు వెళ్లినట్లు సమాచారం. ఈ పరిణామంపై మున్సిపల్ ఉద్యోగులు విస్మయం వ్యక్తం చేశారు. కాగా.. మున్సిపల్ లో పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు జరుగుతున్నట్లు ప్రచారంలో ఉంది. ప్రక్షాళన చేయాల్సిన అధికారులే ఇందుకు సహకరిస్తున్నారు.

## మహాలక్ష్మి నగర్ లో చోరీ

### బంగారం, నగదు ఎత్తుకెళ్లిన దుండగులు




**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** నిజామాబాద్ నగరంలోని నాలుగవ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి దొంగలు హల్చల్ చేశారు. నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహాలక్ష్మి నగర్లో ఓ ఇంట్లో చోరీ చేశారు. తాళం వేసి ఉండటాన్ని గమనించిన దొంగలు లోనికి చొరబడి ఐదున్నర తులాల బంగారం, నగదు ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. కాగా దొంగలు కాలనీలో తిరుగుతున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అవడం జరిగింది

## బీసీ కుల గణన జరిగితేనే మన హక్కులు మనకు చెందుతాయి

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్ గౌడ్




**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** బీసీ కుల గణన జరిగితేనే మన హక్కులు మనకు చెందుతాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని ఆదర్శనగర్ లోని మేరు భవన్ లో జరిగిన బీసి కులగణన పై గురువారం జరిగిన బీసీ సదస్సులో పాల్గొని ప్రసంగించారు. దాదాపు 100 ఏళ్ల తర్వాత మన బీసీ కుల గణన జరుగుతుందని, మనమెంతో మనకంత రిజర్వేషన్లు రావాలంటే ఈ కులగణన జరగాల్సిందే అన్నారు.సోదరులకు బాబా సాహెబ్ అంబేద్కర్ పుణ్యాన వారెంతో వారికి అంత రిజర్వేషన్లు వచ్చాయి. కాని పట్టుమని 8 శాతం కూడా లేని అగ్రవర్ణాలు 10 ఈ డబ్ల్యూఎస్ పేరుతో రిజర్వేషన్లు సాధించారన్నారు. మనం ఎవరికి వ్యతిరేకం కాదు కానీ మన బీసీలకు రాజ్యాంగబద్ధ అధికారాలు లేవని, అదే విధంగా రాజకీయ అధికారాల అండదండలు లేవు కాబట్టే మనకు అన్యాయం జరుగుతుందన్నారు. ఎప్పుడో వంద ఏండ్ల కిందట 1931 లో బ్రిటీష్ పరిపాలనలో జరిపిన కులగణనలో మనం 54 శాతం ఉన్నామని తెలిసింది.అప్పుడు కేవలం 30,40 కులాలే మన బీసీ ల లిస్టులో ఉండే, ఇప్పుడు దాదాపు 130 కులాలు ఉన్నాయి ఇప్పుడు మనం దాదాపు 60 శాతం ఉంటాము అన్నారు. ప్రస్తుతం బీసీ ముద్దు బిడ్డ మహేష్ కుమార్ గౌడ్ చొరవతొనే రాష్ట్రంలో కులగణన సాధ్యమైందని అన్నారు. మనమెంతో మనకు అంత వాటా దక్కాల్సిందేనని,ఈ బీసీ కులగణన జరిగితేనే మన రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత వస్తదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్,ఉద్యోగ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్,జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్,బుస్స ఆంజనేయులు,ఆకుల ప్రసాద్,కరిపే రవిందర్,ధర్మనం దేవేందర్,పోల్కం గంగాకిషన్,కొయ్యాడ శంకర్,శ్రీలత,నారాయణ రెడ్డి,సత్యప్రకాశ్,భూమన్న,పూల్గం హన్మాండ్లు,శ్రీనివాస్,లక్ష్మణా చారి,హనుమంత్ రావు,గంగాధర్,సాయిల ం,భిక్షపతి,కోడూరి స్వామి,నగేష్,సుధర్శన్,బాలన్న తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి




**ప్రజాజ్యోతి బోధన్ ప్రతినిధి:**
వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. గురువారం బీసీ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు రవాణా శాఖ ఆధ్వర్యంలో అవగహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసారిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో బోధన్ ఎంవీఐ శ్రీనివాస్, ఆర్మూర్ ఎంవీఐ వివేకానంద రెడ్డి, బోధన్ టౌన్ సీఐ వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

## గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం అయింది

**ప్రజా జ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దీనిపై తాము కూడా చర్చకు సిద్ధమని జెడ్పీ మాజీ ఛైర్మన్ దాదన్నగారి విఠల్రావు డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్రెడ్డికి ప్రతి సవాల్ విసిరారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో మేనిఫెస్టోలో లేని హామీలనూ అమలు చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలనే అమలు చేయడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, సిరప్ రాజు, సత్య ప్రకాష్, తెలంగాణ శంకర్, శేఖర్ రాజు, ఫహీం ఖురేషి, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## తెయులో సీట్లను భర్తీ చేయాలి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ రూరల్ :** తెలంగాణ యూనివర్సిటీలో పీజీ, ఎల్ఎల్బీ, బీఎడ్ సీట్లను భర్తీ చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. పరిషత్ జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కల్యాణ్, నగరాధ్యక్షుడు అఖిల్ ఆధ్వర్యంలో వీసీకి వినితిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యూనివర్సిటీలో పేద మధ్యతరగతి ప్రతిభావంతులైన విద్యార్థుల విద్యావకాశాలను దూరం చేస్తున్నారన్నారు. తక్షణమే స్పాట్ వెరిఫికేషన్ పెట్టి అర్హులైన విద్యార్థులకు ఆయా కోర్సుల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నాయకులు అఖిల్, నగేష్, వినయ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను తనిఖీ చేసిన ఎంపీడీఓ.




**రెంజల్ నవంబర్ 21(ప్రజాజ్యోతి ):**రెంజల్ మండల కేంద్రంలోని నీలా కునేపల్లి, కళ్యాపూర్, బోర్గం గ్రామాలలోని పలు కాలనిలో సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న ఎన్యుమారేటర్ల పని తిరును పరిశీలించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రెంజల్ మండలాంలోని పలు గ్రామాలను పర్యటిస్తూ సర్వే చేస్తున్న ఎన్యుమారేటర్లకు పలు అంశాలు సూచించడం జరిగిందన్నారు. అలాగే సర్వే పరంగా ఏదైనా ఇబ్బందులు ఉన్నాయా లేదా ఏదైనా కొత్త అంశాలు గమనించారా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమం లో ఎన్యూమరేటర్లు, బిఅంగన్వాడీ టీచర్, రాధికా,వీవోఏ లక్ష్మి సూపరవైజర్లు, పాల్గొన్నారు.